క్లుప్తంగా

వైభవంగా శని త్రయోదశి పూజలు



నవగ్రహ శాంతి హోమం నిర్వహిస్తున్న దృశ్యం

పావగడ: స్థానిక శనీశ్వరాలయంలో శని త్రయోదశి పూజలు శనివారం వైభవంగా నిర్వహించారు. శని త్రయోదశి రోజున శనీశ్వరుడిని దర్శించుకుని పూజలు సమర్పిస్తే సకల పాపాలు, దోషాలు నివారణ అవుతాయని భక్తుల నమ్మకం. శుక్రవారం రాత్రికే పట్టణానికి చేరుకున్న భక్తులు రాత్రి 12 గంటల నుంచే దైవ దర్శనానికి క్యూలో నిల్చున్నారు. శనివారం సాయంత్రం వరకూ భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి అభిషేక పూజలు చేశారు. పలువురు భక్తులు స్వామికి నవ గ్రహ శాంతి హోమాలు నిర్వహించారు. మహిళలు శీతలాంభ దేవికి కుంకుమ పూజలు చేశారు. అలాగే శనీశ్వరుడిని దర్శించుకున్న భక్తులు సమీపంలోని కోట ఆంజనేయస్వామికి ఆనవాయితీగా పూజలు చేశారు.

గురుపౌర్ణమికి ఆలయం ముస్తాబు

మడకశిర: పట్టణంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ప్రారంభమవుతాయి. ఈ వేడుకలు రెండు రోజుల పాటు జరుగుతాయి. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. గురుపౌర్ణమి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

షిర్డీసాయి ఆలయంలో పూజలు



శేష సాయి బాబా ఆలయంలో విశేష అలంకరణ

హిందూపురం: గురుపౌర్ణిమ పురస్కరించుకుని స్థానిక సత్యనారాయణపేటలోని షిర్డీ శేషసాయి సంస్థాన్ ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం మూలవిరాట్ సాయినాథుడికి పంచామృతాభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించి పూజలు చేపట్టారు. అలాగే ఆలయంలో దత్తాత్రేయ స్వామి చిత్రపటానికి అర్చనలు, పూజలు చేపట్టారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో హోమాలు, సత్యవ్రతాలు నిర్వహించారు. తర్వాత హనుమాన్ చాలిసా పారాయణం చేశారు. భక్తులు ఆలయానికి తరలివచ్చి సాయినాథుడికి పూజలు చేపట్టారు.

వైద్యానికి ఆర్థికసాయం



మహిళకు నగదు అందిస్తున్న ఏపీ ఆగ్రోచైర్మన్ నవీన్‌నిశ్చల్

హిందూపురం: పట్టణంలోని 32వ వార్డు బాలాజీనగర్‌కు చెందిన కమలమ్మ అనారోగ్యం బాధపడుతుండగా ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ రూ.20వేలు ఆర్థిక సహాయం అందించారు. వైద్యాధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చేస్తానన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పింఛనే ఆధారం!



వృద్ధురాలు సాకమ్మకు పింఛన్ అందిస్తున్న వలంటీర్

చిలమత్తూరు: జగనన్న అందించే పింఛన్ ద్వారానే జీవనం సాగిస్తోంది ఓ వృద్ధురాలు. కళ్లు కనిపించవు.. కాళ్లూ పనిచేయవు. 80 ఏళ్ల వయసులో ఓ చెట్టు నీడలో అనాథ జీవనం సాగిస్తోంది. కోడూరు -1 సచివాలయ పరిధిలోని తుమ్మలకుంటకు చెందిన సాకమ్మ కు ఇద్దరు సోదరులు ఉన్నారు.. ఆమెను ఎవరూ పట్టించుకోకుండా కొడికొండ చెక్‌పోస్ట్‌లో వదిలేశారు..అప్పటి నుండి ఆ వృద్ధురాలు ఒంటరిగానే జీవిస్తోంది. ఆమె ఉన్న చోటుకే వలంటీర్ వచ్చి పింఛన్ డబ్బు ఇస్తుండడంతో .. వృద్ధురాలు ఆనందం వ్యక్తం చేస్తోంది. పింఛన్ ఎవ్వరు ఇస్తున్నారవ్వా అంటే జగన్ ఇస్తున్నారు సామీ అని తెలపడం విశేషం.

సజావుగా పింఛన్ల పంపిణీ

మడకశిరరూరల్: మండలంలోని గ్రామాల్లో శనివారం ఉదయం పింఛన్ పంపిణీ ప్రారంభమైంది. వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు లబ్ధిదారుల ఇళ్లు, పొలాల వద్దకు వెళ్లి పింఛన్ సొమ్ము అందజేశారు. ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందజేయడం సంతోషంగా ఉందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

పేదలకు వందశాతం సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ



పెనుకొండరూరల్: మునిమడుగులో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ



మణూరులో ప్రజలతో సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ అరుణ్‌బాబు

గోరంట్ల: అర్హులైన ప్రతి నిరుపేదకూ వందశాతం సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని వానవోలు ఒకటో సచివాలయంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సానిపల్లి మంగమ్మ, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, జేసీ చేతన్‌తో కలిసి 'జగనన్న సురక్ష' కార్యక్రమం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలు పచ్చచొక్కాల వారికే అందాయన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష హోదాలో ఉండగా, పాదయాత్ర చేసి, ప్రజా సమస్యలను కళ్లారా చూశారన్నారు. అధికారంలోకి రాగానే నవరత్న పథకాలు తీసుకొచ్చారన్నారు.

అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయం..

హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని ప్రతి పక్షాలు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాయన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర చేస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. రౌడీలా వ్యవహరించే పవన్‌ను ముఖ్యమంత్రి చేస్తే ఎలా ఉంటుందో ప్రజలు ఆలోచించాలన్నారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాములు, ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ సభ్యుడు పాలే జయరాంనాయక్, జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, ఉప సర్పంచ్ బాబు, వానవోలు సహకార సంఘం అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, వానవోలు పంచాయతీ సచివాయల కన్వీనర్ రాఘవేంద్రస్వామి, మండల సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విజయ్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ రంగనాయకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అర్హులకు న్యాయం

అమరాపురం: జగనన్న సురక్షతో అర్హులకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర కుంచిటి వక్కలిగ రాష్ట్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, ఎంపీపీ ఈరన్న పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఆలదపల్లి, వి.అగ్రహారం సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు. అనంతరం 387 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గిరిజమ్మ, ఎంపీపీ ఈరన్న, వైస్.ఎంపీపీ క్రిష్ణమూర్తి, జడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, ఎంపీటీసీ కెంచప్ప, లక్ష్మీదేవి, మండల ప్రత్యేకాధిరి నరసింహమూర్తి, ఎంఎల్‌ఓ రవి, తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీఓ మునిస్వామి పాల్గొన్నారు.

837 సమస్యలకు పరిష్కారం

గుడిబండ: జగనన్న సురక్ష కార్యక్రమంలో 837 సమస్యలను పరిష్కరించినట్లు ఎంపీడీఓ రామారావు తెలిపారు. శనివారం మండల పరిధిలోని చిగతుర్పి పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ప్రజలు 909 సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. 837 సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగతా సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, తహసీల్దార్ నాగభూషణం, భూసర్వే డిప్యూటీ తహసీల్దార్ రాంభూపాల్‌రెడ్డి సర్పంచ్ శివరుద్రమ్మ పాల్గొన్నారు.

మడకశిర రూరల్: ప్రజలు గ్రామ స్థాయిలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని కలెక్టర్ అరుణ్‌బాబు సూచించారు. శనివారం మణూరులో జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రెవెన్యూ సమస్యలను వివరించారు. రేషన్ కార్డులోకి తమ పిల్లలను చేర్పించాలని పలువురు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తూ పరిష్కార మార్గం చూపుతున్నామని వివరించారు. గ్రామ స్థాయిలో అందించే సచివాలయ, ఆర్బీకే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు నుంచి స్వీకరించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్తీక్, తహసీల్దార్ ముర్షావలి, ఎంపీడీఓ సోనిబాయి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సోనిబాయి, తహసీల్దార్ ముర్షావలి, డిప్యూటీ తహసీల్దార్ బాలాంజినేయులు, ఈఓఆర్డీ శైలజ, ఎంపీపీ కవిత, మండల జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, మార్కెట్ యార్డు మాజీ ఉపాధ్యక్షుడు తిమ్మారెడ్డి, ఎంపీటీసీ సునీత, కార్యదర్శి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. అంతకుముందు రొళ్లలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ రామలక్ష్మమ్మ, డిప్యూటీ కలెక్టర్లు మధులత, భవాని శంకరి, పెనుకొండ డీఎల్‌డీఓ శివారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్‌రావు, ఎంపీడీఓ కల్లుమడి ఆజాద్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ భాగ్యలక్ష్మీ, ఈఓఆర్డీ కిష్టప్ప పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

హిందూపురం అర్బన్: హిందూపురం మండలం బీరేపల్లిలో శనివారం జగనన్న సురక్ష పథకాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమక్షంలో నిర్వహించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సర్పంచ్, ఎంపీటీసీ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, ప్రత్యేక అధికారి చంద్రమౌళిరెడ్డి,తహసీల్దార్ హసీనా సుల్తానా, ఈఓఆర్‌డీ నటరాజ్ పాల్గొన్నారు

చిలమత్తూరు: చాగలేరు గ్రామంలో 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ పురుషోత్తమరెడ్డి , తహసీల్దార్ నాగరాజు, ఇన్‌చార్జి ఎంపీడీఓ రామ్‌కుమార్, సర్పంచ్‌లు జయలలిత, బందేపల్లి శంకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బయప్ప, మండల మాజీ కన్వీనర్ సదాశివరెడ్డి, నాయకులు అశ్వర్థరెడ్డి, శ్రీనివాసరెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఈడిగ సూరి,నాగరాజుస్వామి, హరి, షాకీర్, భాస్కర్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, అయూబ్ పాల్గొన్నారు.

లేపాక్షి: మండల కేంద్రం లేపాక్షి-1 గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ ఎంఐపీ పీడీ, మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, సర్పంచ్ ఆదినారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, హౌసింగ్ ఈఈ చంద్రమౌళి, తహసీల్దార్ బాబు, ఎంపీడీఓ నరసింహనాయుడు, వ్యవసాధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

పేదవారి రక్ష- జగనన్న సురక్ష

పెనుకొండ రూరల్: పేదవారికి రక్ష - జగనన్న సురక్ష అని ఎమ్మెల్యే శంకరనారాయణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మునిమడుగు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులకు అందని వారుంటే గుర్తించి 'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, ఎంపీడీవో శివశంకరప్ప, ఎంపీపీ గీత, జెడ్పీటీసీ శ్రీరాములు, సర్పంచ్ అశ్వర్థనారాయణ, వైస్ ఎంపీపీ చంద్రకళ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసులు, మండల కన్వీనర్ బాబు, శ్రీకాంత్ రెడ్డి, రామచంద్ర, డీలర్ సత్యనారాయణ, నారాయణస్వామి, వెంకటరాముడు పాల్గొన్నారు.

సోమందేపల్లి: ప్రజలకు పాలన చేరువ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ గంగమ్మ తెలిపారు. శనివారం మండలంలోని గుడిపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అశ్వర్థనాయక్, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీఓ నాగరాజు రావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, నారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, నాయకులు నాగరాజురావు అమర్, లోకేష్, కేశవ పాల్గొన్నారు.

పరిగి: మండలంలోని ఊటుకూరులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రసాదరావు, తహసీల్దారు సౌజన్య లక్ష్మీ, ఎంపీడీఓ సరస్వతి, ఎంపీపీ సవిత ప్రభాకర్, జెడ్పీటీసీ శ్రీరామప్ప హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ దిలీప్, ఎంపీటీసీ అమరావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు

అర్హులకు న్యాయం చేయడమే 'సురక్ష' ఉద్దేశం

రొద్దం: ప్రతి అర్హుడికీ సంక్షేమ పథకాలు అందించాలన్న ఉద్దేశంతోనే జగనన్న సురక్షను ముఖ్యమంత్రి తీసుకువచ్చారని కలెక్టర్ అరుణ్‌బాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని దొడగట్ట గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు అందివ్వాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ కార్తిక్, తహసీల్దార్ అనంతచారి, ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్, మండల ప్రత్యేక అధికారి నరసయ్య, ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, సర్పంచ్ వనజ, ఎంపీటీసీ బాలాజీ తదితరులు, సచివాలయాల సమన్వయకర్త ఆర్‌పి రవిశేఖర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు రాజ్‌గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'వైద్యులు దైవ స్వరూపులు'

హిందూపురం: వైద్యులు దైవస్వరూపులని, వారి సేవలు వెలకట్టలేనివని వాసవీక్లబ్ అధ్యక్షుడు సూర్యనారాయణ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా శనివారం వాసవీక్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ భూపాళం విజయభాస్కర్, ఉపాధ్యక్షుడు డాక్టర స్వరూప్‌ను ఘనంగా సన్మానించారు. అలాగే వాసవీ క్లబ్‌కు కమిటీ సభ్యుడు, నాగేంద్రబాబు సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చర్చి కార్యదర్శిగా పాల్



హిందూపురం టౌన్: పట్టణంలో ప్రసిద్ధి చెందిన సీఅండ్‌జీ మిషన్ చర్చి నూతన కార్యదర్శిగా మరోసారి తలారి ఐజక్ పాల్ ఎన్నికయ్యారు. 2023–25 సంవత్సరానికి శనివారం జరిగిన డీకెన్ బోర్డు ఎన్నికల్లో ఐజక్ పాల్ అత్యధిక ఓట్లు సాధించి కార్యదర్శిగా విజయం సాధించారు. వరుసగా ఐదవ సారి ఆయన కార్యదర్శిగా ఎన్నికవ్వడంపై చర్చి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ చర్చి అభివృద్ధితో పాటు క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.

జేసీఎస్ మండల ఇన్‌చార్జ్‌ల నియామకం

పెనుకొండ: జేసీఎస్ మండల ఇన్‌చార్జ్‌లను వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో జేసీఎస్ ఇన్‌చార్జ్‌గా బోయరాము, రూరల్ పరిధిలో శ్యాంనాయక్, గోరంట్ల సమరారెడ్డి, పరిగి జేసీఎస్ ఇన్‌చార్జ్‌గా గంగాధరరెడ్డి, రొద్దం జేసీఎస్ ఇన్‌చార్జ్‌గా రవిశేఖర్‌రెడ్డి, సోమందేపల్లి మండలానికి ఇమాంవలిని ఎంపిక చేశారు.

ఘనంగా గంధం వేడుకలు



గంధాన్ని సమర్పిస్తున్న స్వామి వంశీకులు

పెనుకొండ: పట్టణంలోని దర్గాపేటలో వెలసిన సయ్యద్‌షా నానాబా సాహెబ్ షహర్‌వర్ధి స్వామి 18వ గంధం వేడుకలు శనివారం తెల్లవారుజామున ఘనంగా జరిగాయి. స్వామి వారి వంశీకులు సయ్యద్‌షా సయ్యద్ అలి, సయ్యద్‌షా జమీల్ అహ్మద్, షకీల్ అహ్మద్ సయ్యద్ రసూల్‌పీర్‌తో పాటు బాబాయ్య స్వామి వంశీకులు గందాన్ని తీసుకువెళ్లి స్వామి వారి సమాధికి అర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం ఖవ్వాలీ అన్నదానం నిర్వహించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ

గోరంట్ల: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని వానవోలు పంచాయతీ పరిధిలోని కొలిమిపల్లి, గుంటిపల్లి గ్రామంలో సర్పంచ్ శ్రీరాములు నేతృత్వంలో ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ సానిపల్లి మంగమ్మతో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వారు గ్రామంలో ప్రతి గడపకూ వెళ్లి వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత సంక్షేమ పథకాలతో చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి, ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రంగనాయకులు, ఎంపీడీఓ రఘునాథగుప్త, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్ సాహెబ్, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, పెనుకొండ జెడ్పీటీసీ సభ్యులు గుట్టూరు శ్రీరాములు, ఉప సర్పంచ్ బులేట్ బాబు, సచివాలయ కన్వీనర్ రఘువేంద్రరావు, స్థానిక నాయకులు, భాస్కరరెడ్డి, ఓబుళరెడ్డి, గాండ్ల మల్లికార్జున, గాజుల శ్రీనివాసులు , నీలే రంగారెడ్డి, ఈశ్వరయ్య, నీలే రంగారెడ్డి, ఈశ్వరయ్య, చివాయల ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

చార్టర్డ్ అకౌంటెంట్ల దినోత్సవం

హిందూపురం టౌన్: పట్టణంలో చార్డ్ అకౌంటెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ వరదరాజులు అధ్యక్షతన చార్టర్డ్ అకౌంటెంట్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎఫ్ రోడ్డులో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చార్టర్డ్ అకౌంటెంట్లు బాలాజీ గణేష్, రత్నగుప్త, గంగాధర గుప్తా, వెంకటేష్, వైష్ణవి, సదానంద్, నరేంద్ర, స్వచ్ఛంధ సంఘం నిర్వాహకుడు ఉమర్‌ఫారూక్ తదితరులు పాల్గొన్నారు.

4,710 మందికి పంటల బీమా

రొళ్ల: మండలంలో గతేడాది ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన 4,710 మంది రైతులకు ప్రభుత్వం రూ.2.77 కోట్ల పంటల బీమా మంజూరు చేసిందని వీఏఏ ప్రసన్నమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. త్వరలోనే రైతుల ఖాతాల్లో బీమా పరిహారం జమ అవుతుందన్నారు.

శనీశ్వరాలయాల్లో పూజలు

హిందూపురం: శని త్రయోదశిని పురస్కరించుకుని శనివారం డీబీకాలనీ, టీచర్స్‌కాలనీలోని శనేశ్వరస్వామి ఆలయాల్లో మూలవిరాట్ శనీశ్వరుడికి తిలతైలాభిషేకాలు నిర్వహించి వెండి ఆభరణాలతో విశేషంగా అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జ్యేష్టదేవి సమేత శనిదేవుడి ఉత్సవ మూర్తులను విశేష పుష్పాలంకరణలు చేసి ప్రాకారోత్సవం నిర్వహించి కొలువుదీర్చారు. భక్తులు పూజలు నిర్వహించారు.

పౌరహక్కుల దినోత్సవం నిర్వహించండి

పెనుకొండ: దళిత వాడల్లో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలని కేవీపీఎస్ నాయకులు గంగాధర్, రమణ, రమేష్‌లు కోరారు. ఈ మేరకు వారు శనివారం పట్టణంలో డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ హుస్సేన్‌పీరాకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకా దళితులపై వివక్ష కొనసాగుతోందని, అంటరాని తనం వల్ల దళితులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

జగనన్న పాలన ఆదర్శం

పెనుకొండ: జగనన్న పాలన దేశానికే ఆదర్శమని నగర పంచాయితీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలోని 1వ సచివాలయంలో జగనన్న సురక్షా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ధ్రువపత్రాలు అందించారు. అనంతరం నగర పంచాయితీ చైర్మన్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణభార్గవ్, వైస్ చైర్మన్‌లు సునీల్, లోకేష్, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ బోయనరసింహ, కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.



పెనుకొండలో ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న చైర్మన్, కమిషనర్ తదితరులు

ఆలయాభివృద్ధికి విరాళం



లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం అందిస్తున్న దృశ్యం

గోరంట్ల: మండలంలోని గుంతపల్లిలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం గోరంట్లకు చెందిన మాంటిస్సోరి పాఠశాల కారస్పాండెంట్ లలితమ్మ శనివారం రూ. 1,01,016 విరాళం అందించారు.

రేపు గురుపౌర్ణమి వేడుకలు

పెనుకొండ: పట్టణంలోని ఆల్విన్ కాలనీలో వెలసిన సత్యసాయి, షిర్డీసాయి ఆలయంలో ఈనెల 3న గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించనునట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. హోమ వేడుకలు, నగర సంకీర్తన, బాబాల చిత్రపటాల ఊరేగింపు, సామూహిక సత్యనారాయణ వ్రతపూజలు జరుగుతాయన్నారు.


విద్యుత్ చార్జీలు తగ్గించాలి

హిందూపురం అర్బన్: పట్టణంలోని విద్యుత్‌శాఖ డీఈ కార్యాలయం వద్ద విద్యుత్ చార్జీలు తగ్గించాలని శనివారం సీపీఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, నరసింహప్ప, సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

హిందూపురం: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని వైద్యులు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షకుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, పర్యవరణ పరిరక్షకుడు, కన్వీనర్ ఉదయ్‌కుమార్ జన్మదినం సందర్భంగా మేళాపురం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో డాక్టర్లు నరసింహారెడ్డి, దివ్యరెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, రంగప్ప, మనోజ్‌జులియట్, శ్రీరాములు, షాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్లబండ్ల పోటీలు



పోటీల్లో పాల్గొన్న ఎడ్లబండ్లు

సోమందేపల్లి: మండలంలోని నాగినాయని చెరువులో తొలి ఏకాదశి సందర్భంగా సర్పంచ్ అంజినాయక్ ఆధ్వర్యంలో ఎండ్లబండ్ల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఎస్‌ఐ విజయ్‌కుమార్ హాజరై పోటీలను ప్రారంభించారు. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.20 వేలు, రెండో బహుమతి రూ.10 వేలు సర్పంచ్ చేతులమీదుగా అందించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసులు, ఆదెప్ప, కేశవ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్యే వెంకటేశ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పావగడ: విధాన సభ సమావేశాల్లో స్థానిక హమాలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని స్థానిక హమాలీ సంఘం పదాధికారులు ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్‌ను కోరారు. స్థానిక ఎమ్మెల్యే అతిథి గృహంలో శనివారం ఆయన్ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బస్టాండు హమాలీ సంఘం అధ్యక్షుడు రామాంజినప్ప మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్ర అసంఘటిత కార్మికుల సామాజిక భద్రత మండలి నుంచి సంక్షేమ పథకాలు మంజూరు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం మాదిరిగా కళ్యాణ మండలి రూపొందించి ఆర్థిక వనరులు కల్పించి అభివృద్ధి చేయాలన్నారు. లోడింగ్ అన్ లోడింగ్‌కు కనీస వేతనాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. యశస్విని హెల్త్ కార్డులు హమాలీలకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్ మాట్లాడుతూ హమాలీల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ హమాలీ సంఘం కార్యదర్శి నాగరాజు, సుబ్బరాయప్ప, హనుమానాయక్, దుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉట్ల పరుష



గోరంట్ల: మండలంలోని గుంతపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం తొలి ఏకాదశి పండగ సందర్భంగా ఉట్లపరుష నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామికి గుంతపల్లి, పుట్టగుండ్లపల్లి తదితర గ్రామాలకు చెందిన భక్తులు ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. ఉట్లమాను ఎక్కడానికి యువకులు పోటీపడ్డారు. ఉట్ల పరుషను తిలకించడానికి వేలాదిగా తరలివచ్చారు.

గుంతపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఉట్లమాను ఎక్కుతున్న యువకులు

పీహెచ్‌సీ భవనాల నిర్మాణానికి నిధుల మంజూరు

మడకశిర: నియోజకవర్గంలో నూతనంగా మూడు పీహెచ్‌సీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఆర్‌అండ్‌బీ డీఈ శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్లను నేషనల్ హెల్త్ మిషన్ ఈ నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ భవనాల నిర్మాణాన్ని ప్రభుత్వం ఆర్‌అండ్‌బీ శాఖకు అప్పగించినట్లు వెల్లడించారు. మోరుబాగల్, మ.దూడి, రత్నగిరిలో నూతనంగా పీహెచ్‌సీ భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు.

కార్డుదారులకు బియ్యంతో పాటు రాగులు

హిందూపురం టౌన్: పట్టణ, మండల పరిధిలో రేషన్‌కార్డు దారులకు జూలైకు సంబంధించి బియ్యంతో పాటు మూడు కిలోల రాగులు ఉచితంగా, అర కిలో చక్కెర రూ.17కు అందించనున్నట్లు తహసీల్దార్ హసీనా సుల్తాన్ శనివారం తెలిపారు. అంత్యోదయ కార్డుదారులకు కిలో చెక్కర రూ.13.50కు పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే అర్బన్ పరిధిలో కార్డుదారులకు గోధుమ పిండి కిలో రూ.16కు పంపిణీ చేస్తామన్నారు. అవకాశాన్ని కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

రొద్దం: మండలంలోని ఎం.కొత్తపల్లి గ్రామ పంచాయతీ గౌరాజుపల్లిలో ఆదివారం ఉదయం 8 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్, ఎంపీపీ చంద్రశేఖర్ శనివారం తెలిపారు.